మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ప్రజలకు అందుబాటులోకి ప్రభుత్వ కార్యాలయాలు..

త్వరలోనే అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు స్వంత భవనాలు
వనపర్తిలో పంచాయతీరాజ్ ఎస్ఈ కార్యాలయాన్ని
ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి.నిరంజన్ రెడ్డి
పాల్గొన్న ఎమ్మెల్యే అబ్రహం,కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

కార్యాలయాన్ని ఎమ్మెల్యే అబ్రహం,కలెక్టర్,తేజస్ నంద లాల్ పవర్ తో ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్11,ప్రభాతవార్త: ప్రజలకు అందుబాటులోకి ప్రభుత్వ కార్యాలయాలు అందు బాటులో ఉన్నాయని,త్వరలోనే అన్ని ప్రభుత్వ కార్యా ల యాలకు స్వంత భవనాలు ఉంటాయని.అందుకు కా వాల్సిన స్థలాలు సేకరణ చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి,నిరంజన్ రెడ్డి కలెక్టర్ ను ఆదేశించారు. సోమవారం వనపర్తిలో పంచాయతీరాజ్ ఎస్ ఈ కా ర్యాలయాన్ని ఆయన ఎమ్మెల్యే వీఎం అబ్రహం,కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్‌తో కలిసి ప్రారంభించారు.ఈసందర్భంగా మంత్రి.నిరంజన్‌రెడ్డి మాట్లాడు తూ పంచాయతీరాజ్.ఆర్,బి,విద్యుత్,ఆర్‌డబ్లూఎస్‌శాఖల ఎస్‌ఈకేంద్రాలను ఇప్పటివరకు వనపర్తిలో ఏర్పాటుచేశామని,వనపర్తికేంద్రంగా ఇంజనీరింగ్ పనులు వేగంగా జరిగేందుకు దోహదపడుతున్నా యని పేర్కొన్నారు.ఎక్కడికక్కడ పరిపాలనపరమైన నిర్ణయాలకు ఆస్కారం అభించిందని,జిల్లాల పు నర్విభజన అనంతరం తిరిగి వివిధ శాఖాధిపతుల వ్యవస్థ పునర్ వ్యవస్థీకరణ జరుగుతుందన్నారు. ఇది ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుకు నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,గట్టు యాదవ్,నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

అక్షరాస్యతలో మొదటిస్థానం సాధించాలి..

గద్వాలజిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : గట్టు మండల అక్షరాస్యతలో మొదటిస్థానం సాధిం చాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నా రు. గట్టు మండలం చాగదోణ ప్రభుత్వ ఉన్న త పాఠశ్రాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు కు నిధులను మంజూరు చేసి, కప్యూటర్‌లను ఎంపిపి విజయ్‌కుమార్‌కి సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో అందజేశారు. పాఠశాలలో ల్యాబ్ ఏర్పాటు కొరకు సిబిఎఫ్ నిధుల నుండి 5 కంప్యూటర్‌లను కేటాయించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చాగదోణ ప్రభుత్వ పాఠశాలను ఎంతో ఆసక్తితో అత్యంత సుందరంగా తయారు చేసిన ఎంపిపి విజయ్‌కుమార్ కృషిని గుర్తించి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశామని, పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు అవసరమైన కంప్యూటర్లను ఇతర పరికరాలను సమకూర్చి అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్ర మంలో మిట్టదొడ్డి సర్పంచ్ సెడ్రిక్, తుమ్మల చెరువు జగదీశ్వర్‌రెడ్డి, చినన నరసింహులు, మిట్టదొడ్డి ఆంజనేయులు, జయరాంగౌడ్, ఈఓఎం శివకుమార్ పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్లు అందజేస్తున్న కలెక్టర్

4 కేజీల గంజాయి పట్టివేత.నిందుతుడి అరెస్టు..

పానగల్,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త : మండల కేం ద్రంలో ఆదివారం నాలుగు కిలోకి గంజాయితో బైక్ పై వెళ్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన మం డల కేంద్రంలో చోటుచేసుకుంది.ఎస్సై వేణు వివ రాల ప్రకారంమండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా లో పోలీసులు వెహికల్ చెకింగ్ చేస్తుండగా.వనపర్తి వైపునుండి హెచ్ఎఫ్ డీలక్స్ టీఎస్06 ఈకే 50 81 మోటర్ బైక్ పై వస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అనుమానంతో సోదా నిర్వహించే క్రమంలో, పోలీ సులను చూసి తప్పించుకొని పారి పోవుటకు ప్రయ త్నించగా క్రమంలో,పోలీసులను చూసి తప్పించు కొని పారి పోవుటకు ప్రయత్నించగా పోలీసులు పట్టుకుని తనిఖీ చేయగా తన వద్ద ఉన్న ప్లాస్టిక్ బ్యాగులు దాదాపు నాలుగు కిలోలకు పైగా గంజాయి లభ్యం అయినట్లు ఆయన తెలిపారు. స్థానిక తాసిల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించగా నిషేధిత గంజాయి సీజ్ చేసి నిందితుని అదుపు లోకి తీసుకున్నట్లు అయినా తెలిపారు.నిందితుగు వివనగండ్ల మండలం తూంకుంట గ్రామానికి చెందిన బేగిని శివ తండ్రి బాలస్వామి 31 సంవత్సరాలు ఎస్సైతెలిపారు..కాగా సోమవారం నిందితుడు శివను పూర్తి ఆధారాలతో సహా స్థానిక మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్కు తరలించినట్టు వనపర్తి ఇన్చార్జి సిఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ప్రజావాణి పిర్యాదులు వెంటనే పరిష్కారం చూపాలి..

వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త : ప్రజావాణి ద్వారా అందే ప్రతి అర్జీ నిశితంగా పరిశీలించి వెంటనే పరిష్కారం చూపించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికా రులను ఆదేశించారు. సోమవారం పౌరుల నుంచి మొత్తం 60 అర్జీలు స్వీకరించారు.ప్ర భుత్వం ప్రవేశ పెట్టిన దళిత బంధు గృహ లక్ష్మి పథకాల అమలు కొరకు లబ్దిదారుల ఎంపికలు పారదర్శకంగా ఉండాలని మం డల ప్రత్యేక అధికారులు,తాహాసిల్దారులు,ఎం పీడీవోలను ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న జిఒ 58,59 అర్జీలు సత్వరం పూర్తిచేయాలని సూచించారు.వ్యవసాయ రుణాలు మాఫీ విషయంలో జిల్లాలో 462 మంది రైతులకు బ్యాంక్ ఖాతాలు లేకపోవడంతో వారికి రుణమాఫీ కాలేదని అలాం టి వారిని పంచాయతీ కార్యదర్శులు, తాహాసి ల్దార్లతోపాటు వివరాలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం చేసే ఆర్థిక సహాయంతో ఎలాంటి లబ్ది పొందవచ్చునో అందుకు తగిన సాంకేతిక సహకా రాన్ని ప్రజలకు అందించాలని అధికారులను సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ యస్.తిరుపతిరావు,ఆర్డిఓ పద్మావతి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

అన్యాయం ఓడింది.. న్యాయం గెలిచింది..

క్షేత్రస్థాయిలో ప్రజలకు ముఖం చూపించలేక
పట్టణాల వెంట పరుగులు తీస్తున్న మాజీ మంత్రి
ప్రజాక్షేత్రంలో డికె అరుణకు శిక్ష తప్పదు
పట్టణంలో బాణాసంచా కాల్చి సంబురాలు

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు11 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ (వైఎస్ ఆర్ విగ్రహం) దగ్గర గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహనరెడ్డికి సుప్రీంకోర్టు ద్వారా స్టే రావ డంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ ఆధ్వర్యంలో టపాకాయలు కాలుస్తూ స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, తనయుడు బండ్ల సాయిసాకేత్‌రెడ్డి హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి విజయం అప్పటి కాంగ్రెస్ నాయకులు, ఇప్పటి బిజెపి నాయకుల బంగ్లా నాయకులు దొడ్డి దారిలో అడ్డదారిలో అధికారి సొంతం చేసుకోవాలని దురుద్దేశంతో ప్రజలు 2018లో బ్రహ్మాండమైన మెజార్టీతో మా నాయకుడు గెలిపిస్తే మాజీ మంత్రి ప్రజా తీర్పు అనే కురు క్షేత్రంలో ఎదుర్కొనే ధైర్యం లేక కోర్టుకు వెళ్లి మన ఎమ్మెల్యేకు రావడం జరిగింది. ఇది చాలా సంతో షమైన విషయం అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజా కురుక్షేత్రంలో మా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి విజయ్, జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఎంపిపి సుదర్శ న్‌రెడ్డి,గద్వాలటౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత నాగర్‌దొడ్డి వెంకటరాములు,వివిధగ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి, గద్వాల టౌన్ యూత్ అధ్యక్షుడు గంజిపేట మధు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఢిల్లీ వైద్య బృందం..

గండీడ్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : గండీడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి కాయక ల్పకు ఎంపిక కావడంతో ఆసుపత్రిని నేషనల్ క్వాలిటీ అస్సూరెన్స్ స్టాండర్డ్ కమిటి డా. ప్రశాంత్ నాయక్, డా. మౌసం ఘోష్ బృందం ఆసు పత్రి నిర్వహణపై రెండు రో జుల కార్యక్రమంలో భాగంగ సోమవారం ఫార్మసీ, ల్యాబ్ ను రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించిన ట్లు తెలిపారు. కార్యక్రమం లో వైద్యాధికారి చంద్రశేఖర్, సిహెచ్ఓ రాములునాయక్, క్వాలిటీ కంట్రోలర్ రాజేష్, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న ఢిల్లీ వైద్య బృందం

మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఆల..!!

భూత్పూర్,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త : రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి,బీఆర్ఎస్ కార్యని ర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావును సోమవా రం రాష్ట్ర రాజధాని హైద రాబాద్‌లోని ప్రగతిభవన్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మర్యా దపూర్వకంగా కలిసి కొత్త మున్సిపాలిటీలైన భూ త్పూర్,కొత్తకోటలలో నెలకొన్న సమస్యలు,నిధుల గురించి చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మంత్రి కేటీఆర్‌కు దేవరకద్ర నియోజకవర్గంలోని భూత్పూర్, కొత్తకోట మున్సిపాలీటీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు.మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను పరిష్క రిస్తామని స్పష్టమైన హామి ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.

గిరిజన జాతి అభ్యున్నతికి..
కట్టుబడి ఉన్నాం..!

3146 తండాలను పంచాయతీ చేసిన ఘనత కెసిఆర్‌ది
మీడియా సమావేశంలో
మంత్రులు సత్యవతి రాథోడ్, శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్‌బ్యూరో, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :గిరిజనజాతి అభివృద్ధి, సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంద ని రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథో డ్ అన్నారు. సోమవారం ఆమె మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ని యోజకవర్గం, బాలానగర్ మండలం పెద్దాయపల్లి వద్ద రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బంజారా భవన్‌కు శంకుస్థా పన చేశారు. 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గిరిజన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. అంతేకాక ప్రధాన రహదారి నుంచి వనమోనిగడ్డ రోడ్డు వరకు రెండు కోట్ల రూపాయలతో నిర్మిం చనున్న బిటి రోడ్డుకు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గిరిజనుల అభివృ ద్ధిలో భాగంగా వారికి ఆత్మగౌరవాన్ని కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్‌లో 50 కోట్ల రూపాయలతో కొమరం భీమ్ ఆదివాసి భవనం నిర్మించడం జరిగిందని, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 56 నియోజకర్గాలలో ఒక్కోటి 2 కోట్ల రూపాయల వ్యయంతో 100 కోట్ల రూపాయలతో గిరిజన భవనం నిర్మిస్తున్నామ ని తెలిపారు. తండాలలో సరైన మౌలిక వసతులు లేనందున 4 కోట్లతో అన్ని తండాలకు ఆదివాసి గూడెలకు బిటి రోడ్లను మంజూ రు చేయడం జరిగిందని, ఇది చరిత్రలో గొప్ప విషయం అన్నారు. అందరితో సమానంగా గిరిజనులకు సమాజలో గుర్తింపు ఇచ్చేందుకు రాష్ట్రంలోని 3146 గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించడం జరిగిందని 600 కోట్ల రూపాయలతో వాటికి సొంత భవనాలను మంజూరు చేసిన ఘనత తమదని అన్నారు. తెలంగాణ రాకముందు 91 గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా, తెలంగాణ వచ్చిన తర్వాత మరో 98 నిర్మాణం చేపట్టామని తెలిపారు. గురుకుల పాఠశాలల నిర్మాణానికి 275 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, గిరిజనుల రిజర్వేషన్లను 6 నుండి 10 శాతం పెంచామని, గిరిజనుల పట్ల, గిరిజన జాతిపట్ల కెసిఆర్‌కున్న ప్రేమ గొప్పదని ఆమె కొనియాడారు. 2006 నుండి గిరిజనులకు 3 లక్షల ఎకరాలు ఇస్తే తాము పోదుపట్టాల కింద నాలుగు లక్షల ఎకరాలను పంపిణీ చేసి గిరిజనులను యజమానులుగా చేయడం జరిగిందని తెలిపారు. బాలానగర్ మండలంలో చేపట్టిన రోడ్లు, గిరిజన భవన్‌లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రభుత్వాలు గిరిజనుల గురించి పట్టించుకోలేదని, అంతేకాక కనీసం సేవాలాల్ మహరాజు గుడిని కట్టలేదని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి జిల్లాలో గిరిజన భవన్‌లు నిర్మించడమే కాకుండా, గిరిజనులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా ప్రతి తండాలోని గిరిజన బిడ్డలు, రైతు బిడ్డలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై అక్కడినుండి జలాలను తీసుకుని వచ్చి వారి తండాలలో పూజలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. గతంతో పోలిస్తే ఇప్పటికి తండాల పరిస్థితి ఎంతో మారిందని అన్నారు. పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే డా. సి. లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, గిరిజన కార్పోరేషన్ చైర్మన్ వాల్యానాయక్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్, ఎంపిపి కమల వాల్యనాయక్, ఎంపిటిసి స్నేహలత, సర్పంచ్ శంకర్‌నాయక్, ఇతర ప్రజా ప్రతినిధులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్, వేదికపై మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపి మన్నె, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, వాల్యానాయక్

ప్రపంచం నివ్వెరపోయే విధంగా
సుజల దృశ్యాన్ని చూడబోతున్నారు..

- పాలమూరు జిల్లా ప్రజలు కళ్లలో ఒత్తులు
పెట్టుకొని చూసిన ఏన్నో ఏళ్ల కల సాకారం కాబోతుంది...
- ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల
మీదుగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రారంభోత్సవం...
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి,
రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త: ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పాలమూరు ప్రజల కలలు సెప్టెంబర్ 16న సాకారం కాబోతున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. సెప్టెంబర్ 16న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును నార్లపూర్ ఇంటెక్ దగ్గర ప్రారంభోత్సవం చేయడంతో పాటు బహిరంగ సభ ఏర్పా టుకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించడానికి సోమవారం కొల్లా పూర్ శాసనసభ్యులు భీరం హర్షవర్ధన్‌రెడ్డి, ప్రభుత్వ విఫ్, అచ్చంపే ట గువ్వల బాలరాజు, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్,ఐ.జి.షాన వాజ్ ఖాసీంలతో కలిసి కొల్లాపూర్, నార్లపూర్ వద్ద ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులుమాట్లాడుతూ సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కృష్ణనదీ పాలమూరు గుండా ప్రవ హిస్తున్నప్పటికి తాగడానికి గుక్కెడు నీళ్లు కరువయ్యేదన్నారు. అప్పటి పాలకులను అడిగితే నది ఏమో కిందికి ఉంటే మీ పాలమూ రు గడ్డమీద ఉన్నది, నీళ్లు ఎలా వస్తాయి అని హేళన చేసేవార న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉద్యమ సమయంలో అలంపూర్ వద్ద పాలమూరు గోస చూసి కన్నీరు పెట్టుకున్నారని గుర్తు చేశారు. అనాడు ఉద్యమంలో ఉన్న మేము నేడు ప్రభుత్వంలో ఉన్నాము. మరి ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచంలోనే అత్యంత పెద్ద మోటార్లు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు ఏర్పాటు చేసి నీళ్లను ఎత్తి పోసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 16న నార్లపూర్ కంట్రోల్ రూం వద్ద స్విచ్ ఆన్ చేసి ఇంటెక్ వద్ద కృష్ణమ్మకు పూలు చల్లనున్నారని వెల్లడించారు. ఆ రోజున ఉమ్మడి పాలమూరు నుంచి ప్రతి తాండా, ప్రతి గ్రామం నుంచి ప్రజలు కళశాలతో వచ్చి కృష్ణా నదీ నీళ్లు తీసుకొని వెళ్లి అన్ని దేవాలయాల్లోని దేవతల పాదాలు కడిగేందుకు వస్తున్నారని తెలియజేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుతో ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు రంగారెడ్డి, నల్గొండ జిల్లాలో సస్యశ్యామలం కాబోతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టును ఆపేందుకు ఎన్ని కుట్రలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నింటిని పటాపంచెలు చేసి పర్యావరణ అనుమతులు సాధించడంతో పాటు అన్ని అనుమతులు మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, తాండాలు రాబోవు రోజుల్లో పాలమూరు జిల్లాను సస్యశ్యామలం కాబోతుందని తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామని చెప్పారు. అదే విధంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కే.తారాక రామారావు అనేక పరిశ్రమలు తెస్తున్నారని, అందువల్ల పాలమూరు జిల్లా ఒకప్పటి వలసల జిల్లా కాకుండా ఎవరైన బతకాలంటే వేరే ప్రాంతం వాళ్లు పాలమూరు జిల్లాకు రావాల్సి ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నార్లపూర్ కంట్రోల్ రూం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో జోగులాండ డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కె.మనోహర్, మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ, నారాయణపేట ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు, గద్వాల ఎస్పీ సృజన, ఇరిగేషన్ ఆర్ఆండ్‌బీ శాఖ ఉన్నతాధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు శ్రీనివాస్‌గౌడ్,నిరంజన్‌రెడ్డి

పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టాలి..

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి మాదిగ

కొల్లాపూర్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : పార్లమెంట్ సమావేశాల్లో సెప్టెంబర్ 18 నుండి 22 వరకు జరిగే ప్రత్యేక సమావేశాలలో ఎస్సీల వర్గీకరణ బిల్లుపెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కా ర్యదర్శి యాదగిరి మాదిగ డిమాండ్ చేశారు. వంద రోజుల్లో వర్గీక రణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి నిర్లక్ష్య వైఖరికి నిరసనగా, కొల్లా పూర్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కొల్లాపూర్ తాలూకా కేంద్రంలో ఆర్డీఓ కార్యాలయం దగ్గర రిలే నిరాహార దీక్షల ప్రారంభ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా హాజరై ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి యా దగిరి మాదిగ, ఎంఎస్పి నాగర్‌కర్నూల్ జిల్లా ఇంఛార్జి బాకారం శ్రీనివాస్ మాదిగలు దీక్షలు ప్రారంభించి మాట్లాడుతూ ఎస్సీ వర్గీక రణ బిల్లును ఈనెల 18 నుండి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెం ట్ సమావేశాలలోనే చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. అదేవిధంగా పాలకులతో పాటు ప్రతిపక్షాలు కూడా ఎస్సీ వర్గీకరణ కోసం పాలకులపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. సామాజిక న్యాయమని చెప్పి అనేకమార్లు మాట్లాడిన ప్రతిపక్షాలు మౌనం వహించడం మాదిగ ఉపకులాలకు ద్రోహం చేసినట్లేనని ఇప్పటికైనా ప్రత్యేక పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించే విధంగా కేంద్రంపై ఒత్తిడి పెంచే విధంగా ప్రతిపక్షాల నాయ కులు మాట్లాడాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం మాదిగల మీద చిత్తశుద్ధి ఉంటే ఈనెల 18 నుంచి జరగబోయే ప్రత్యేక పార్లమెం ట్‌లోనే బిల్లు పెట్టి బిజెపి పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మాదిగలకు బిజెపియే మొదటి ప్రధాన శత్రు వుగా భావించవలసి వస్తుందని అన్నారు. కార్యక్రంలో ఎమ్మెస్పీ నా యకులు శీలం అగ్రస్వామి, పుట్టపాగ రాము, చెల్లపాటి రాజమౌళి, బొల్లి రామకృష్ణ, జిల్లా కో కన్వీనర్‌లు బచ్చలకూర లక్ష్మణ్, కల్మూరి కురుమయ్య, మీసాల నాగరాజు, చిన్నంబావి మండల అధ్యక్షులు బత్తిని కురుమయ్య, కొల్లాపూర్ పట్టణ ఇంఛార్జి బుషపోగుల కురుమయ్య, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయం దగ్గర కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

సుప్రీం కోర్టులో గద్వాల ఎమ్మెల్యే
'బండ్ల'కు ఊరట

- ఈనెల24న హైకోర్టు వెలువరించిన తీర్పుపై స్టే..
- రెండు వారాల్లో కౌంటర్ అఫిడవిట్ సమర్పించాలని నోటిసులు

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : తన ఎన్నికల అఫిడవిట్‌కు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి భారీ ఊరట లభిం చింది. ఆగస్టు 24వ తేదీన తెలంగాణ హైకోర్టు వెలవరించిన తీర్పుపై సుప్రీ కోర్టు స్టే విధించింది. ఈమేరకు కేంద్రం ఎన్నికల సంఘానికి, ప్రతి వాదులకు నోటీసులు జారీ చేసింది. అయితే రెండు వారాల్లో కౌంటర్ అఫిడవిట్ రూపంలో అభ్యంతరాలను సుప్రీం కోర్టుకు సమర్పించాలని తెలిపింది. కేసు విచారణకు సం బంధించి నాలుగు వారాల తర్వాత ఉంటుందని జస్టిస్ సూర్య కాంత,జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం పేర్కొంది. సోమవా రం సుప్రీం కోర్టులో కేసు విచారణకు రాగా బండ్ల తరపు న్యా యవాది సుందరం వాదిస్తూ మాజీ ఎమ్మెల్యే డీకే అరుణ ఎమ్మె ల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఎన్నిక చెల్లదంటూ పలు అంశాల ను హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేస్తూ వాటికి సంబంధిం చిన ఆధారాలను కోర్టుకు సమర్పించారు. బ్యాంక్ అకౌంట్ వివ రాలను బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తన అఫిడవిట్‌లో పొందుపర్చ లేదని, అయితే అవవి సేవింగ్స్ అని డిపాజిట్లు కావని అందుకే వివరాలు వెల్లడించలేదని వివరించారు. అవి కూడా ఆయన భార్య పేరున ఉన్నాయన్నారు. బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి భూము ల క్రయ విక్రయాలు చేపట్టారని డీకే అర

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాస్ అన్నారు. జిల్లా నూతన సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశం హాలులో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అన్ని శాఖలకు సంబంధించి మొత్తం (87) దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 12 ఆసరా పెన్షన్‌కు సంబంధించినవి, 75 భూ సమస్యలకు సంబంధించినవి వచ్చాని అదనపు కలెక్టర్ తెలిపారు. మండలం వారిగా తహసిల్దార్ల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఎస్‌డిసి సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బిజెపి,బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరిన మైలగడ్డ గ్రామస్తులు..

పార్టీలోకి ఆహ్వానించిన తాలూకా కో ఆర్డినేటర్ జడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ

కెటిదొడ్డి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కార్యాలయంలో మండల పరిధిలోని మైలగడ్డ గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు 20 మంది కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాతపాలెం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో చిన్న చింతలన్న, మురళి, చంద్రశేఖర్, పెద్ద చింతలన్న, ఆంజనేయులు ఉన్నారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, అమరవాయి కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గట్టు కృష్ణమూర్తి, పాతపాలెం శ్రీనివాస్‌గౌడ్, రాఘవేంద్రరెడ్డి, ఆనంద్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పుట్టపల్లిలో శివలింగానికి పంచామృతాభిషేకం..

శివలింగానికి పుష్పాలంకరణ

దేవరకద్ర, సెప్టెంబరు 11 ప్రభాతావార్త: దేవరకద్ర మండలం పుట్టపల్లిలోని శివాలయంలో సోమవారం శివలింగానికి పంచామృతాభిషేకం పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వభ హించారు. శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా శివాలయంలో శివలింగానికి పంచామృతాలతో పూజారి గోపన్‌పల్లి మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే లింగాష్టకం, శివాష్టకం, బిల్వార్చన తదితర పూజా కార్యక్రమాలను కూడ నిర్వహించారు. శివలింగాన్ని వివిధ రకాల పండ్లు, పత్రి పుష్పాలతో అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం ప్రసాదపంపిణీ కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిహిళలు, యువకులు, గ్రామపెద్దలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరిక..

భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిన గోనుపాడు వార్డు మెంబర్లు. గ్రామస్తులు

పార్టీలోకి ఆహ్వానించిన తాలూకా కో ఆర్డినేటర్ జడ్పీ చైర్‌పర్సన్ సరిత

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని జడ్పీ చైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో గద్వాల మండల పరిధిలోని గోనుపాడు గ్రామానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు మెంబర్లు బోయరవి వడ్డె పరశురాముడు, ఆంజనేయులు, కరాటే ఆంజేయులు, ఎగ్గని ఆంజనేయులు, నాగరాజు, డికె గోవింద్, 200ల మంది కాంగ్రెస్ పార్టీ నాయకడు గోను పాడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జడ్పీ చైర్‌పర్సన్ సరిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిని సరిత కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, అమరవాయి కృష్ణారెడ్డి, ఆనంద్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, ఖాజా, అతికూర రెహమాన్, జెకె అంజి, లచ్చి, రాము, రాజు, దాసు, డికె అంజి, కిట్టన్న, డ్రైవర్ కృష్ణయ్య, నూర్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

ఆవేశంతో కాదు ఆలోచించండి..

పానగల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : విద్యార్థులు ఎలాంటి క్షణికావేశానికి లోను కాకుండా చదువుల ఒత్తిడితో మానసికంగా ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఆత్మహత్య లాంటివి చేసుకోకూతదని ప్రిన్సిపల్ ప్రకాశం శెట్టి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లా డారు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతు ఆత్మహత్య ప్రయత్నం, లో బాగంగా విద్యార్థులు లేనిది ఉన్నట్లు బ్రమపడటం, ఏకాగ్రత్తలోపం, స్వీయా నియంత్రణ లేకపోవ టం, తనను తాను నీదించుకోవటం, తనలో తానుమాట్లాడుకోవడం, ఇలాంటి లక్షణాలు కనిపించినా తోటి మిత్రులతో కాని, ఉపాధ్యాయులతోకాని వైద్యసిబ్బందితో కాని, మానసికవైద్యుడిని కాని సంప్రదించాలని, మీకు తెలిసినవారికీకాని మానసిక సమస్యలు తలెత్తిన. వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14416. నంబర్‌కు డయల్ చేయడం ద్వారా సమస్యలు పరిష్కృతమవుతాయని అన్నారు. అలాగే మండలంలోని కేజీబీవీ తోపాటు కేతేపల్లి లత పాఠశాలలో కూడా అవగాహన కార్యక్రమాలను చేపట్టినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పి వైద్యాధికారి శ్రీకాంత్, సూపర్ వైజర్స్ సంతోషమ్మ, సుమనశ్రీ వైద్య సిబ్బంది రాంచందర్, మదన్ గోపాల్, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

పక్షవాత బాధితుడికి ఆర్థిక సహాయం అందజేసిన మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : వనపర్తి పట్టణంలోని 10వ వార్డు మంగళ్ కాలనీకి చెందిన జీ.బాలస్వామి గత కొంతకాలంగా పక్షవాతంతో ఇబ్బందులు పడుతున్నాడు. ఇతని వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో విషయాన్ని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు మెగా రెడ్డి తెలియజేశారు. అందుకు స్పందించిన మేఘారెడ్డి తన అనుచర గణంతో ఆ కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయంగా అందజేయించారు. ఆర్థిక సహాయం చేసిన మేఘారెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి కౌన్సిలర్లు రాధాకృష్ణ, వెంకటేష్, మాజీ సర్పంచ్ సత్యశీలా రెడ్డి, శంకరయ్య, నాయకులు సతీష్కుమార్ శివకుమార్ పాల్గొన్నారు.

జిల్లా యాదవ విద్యావంతుల వేదిక కార్యనిర్వాహక అధ్యక్షుడిగా జుర్రు..!!

భూత్పూర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : జిల్లా యాదవ విద్యావంతుల వేదిక కార్యనిర్వాహక అధ్యక్షుడిగా భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని గోప్లాపూర్‌కు చెందిన ఉపాధ్యాయుడు జుర్రు నారాయణ యాదవ్ సోమవారం ఆ సంఘ సభ్యులచే ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నారాయణను జిల్లా యాదవ సంఘం సభ్యులు శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎన్నుకున్నందున యాదవ విద్యావంతుల తరఫున తన వంతు కృషిగా పోరాడతానని జుర్రు నారాయణ పేర్కొన్నారు.

కొలిచిన వారికి కొంగుబంగారం రంగనాయకస్వామి..!

- నేటి నుండి రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- ఉత్సవాలకు ముస్తాబైన వెంకటాయపల్లి
- 14న రథోత్సవం

దేవరకద్ర, సెప్టెంబరు11ప్రభాతవార్త: కొలిచినవారికి కొంగు బంగారమై విరాజిల్లుతుంది దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలోని శ్రీరంగనాయకస్వామి దేవస్థానం. వెంకటాయపల్లి గ్రామస్థులు శ్రీ రంగనాయకస్వామివారిని తమ ఇలవేల్పు దైవంగా కొలుస్తారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో తరలివస్తారు. ఇంతటి విశిష్టత గల స్వామివారి బ్రహ్మోత్సవాలను ప్రతిఏడాది గ్రామస్థులు అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ గ్రామ ఊరగుట్టపై వెలసిన స్వామి వారి బ్రహ్మోత్సవాలకు గ్రామస్థులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నెల 12 నుండి 14 వరకు ఈ ఉత్సవాలు కొనసాగుతాయి.

పల్లకిసేవతో ఉత్సవాలకు శ్రీకారం.. ఉత్సవాల మొదటిరోజు శ్రీ రంగనాయకస్వామి వారి సన్నిధిలో స్వామివారి పల్లకిసేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. అలాగే 13న రాత్రి స్వామి వారి ప్రభోత్సవాన్ని నిర్వహిస్తారు. 14న అర్ధరాత్రి దాటిని తరువాత ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన స్వామి వారి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని కూడ నిర్వహిస్తారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానాన్ని రంగురంగుల విద్యుత్‌బట్టులతో శోభాయమానంగా అలంకరించారు. రథోత్సవం రోజు స్వామి వారిని రథం పై దేవస్థానం నుండి గ్రామంలోని రచ్చకట్ట వరకు సన్నాయి, బ్యాండు వాయిధ్యాలు, భక్తుల హరినామశ్చరణల మద్య ఊరేగిస్తారు. అక్కడ స్వామి వారికి వేపచెట్టు కింద ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడే స్వామి వారి మహామంగళహారతిని దర్శనార్థం ప్రజలకు చూయిస్తారు. అనంతరం అక్కడి నుండి మళ్ళీ స్వామి వారిని రథం పై దేవస్థానం వరకు తీసుకవస్తారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వహకులు తెలిపారు. కావున ఈ ఉత్సవాలలో గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని గ్రామస్థులు కోరారు.

దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో రంగనాయకస్వామి దేవస్థానం

అలంకరణలో శ్రీ రంగనాయకస్వామి వారు

1948 చట్ట ప్రకారం పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనాలు జీవో తేవాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు

వీపనగండ్ల, సెప్టెంబర్12, ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలో సోమవారం వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు పెంచాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు తహసీల్దార్ వరలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ కూలీలకు 1948 చట్టం ప్రకారంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు జీవో తెచ్చి కూలి రేట్లు పెంచాలని వీపనగండ్ల మండల తహసిల్దార్ వరలక్ష్మికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పడి ఇప్పటికి 9 సంవత్సరాలు పూర్తి అవుతుంది. అయిన వ్యవసాయంలో కూలీ పనులు చేసుకునే వ్యవసాయ కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి 1948 చట్టం ప్రకారంగా కూలీ రేట్లు పెంచి జీవోను తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉన్నా, కేంద్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని పక్కకు పెట్టి వ్యవసాయ కూలీల మీద భారాలు మోపే విధంగా నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించకుండా గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఇప్పటికీ 350 శాతం పైబడి పెంచడం జరిగింది. 1948 వ్యవసాయ కూలీల చట్టాన్ని కూడా సవరించి రెండు సంవత్సరాలకు బదులుగా ఐదు సంవత్సరాలకోసారి కూలి రేల్లు పెంపుకై సవరణ చేసింది. అయినా ఇప్పటికీ ఒక్కసారి కూడా కూలి రేట్ల పెంపుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము జీవోను తెచ్చిన దాఖాలాలు లేవు అని దీని మూలంగా వ్యవసాయ కూలీల కుటుంబాలు అప్పుల భారాన్ని మోస్తూ పౌష్టికాహారానికి దూరమవుతూ దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న వ్యవసాయ కూలీ కుటుంబాల కోసం 1948 చట్టం ప్రకారం ఇప్పటికైనా పెరిగిన ధరలు అనుగుణంగా కనీస వేతనాలను పెంచి జీవోను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అని వారు అన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జరుగుతున్న నిత్యవసర ధరలను నియంత్రించాలని దాని వలన వ్యవసాయ కూలీల, పేదల పై భారం పడకుండా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వీ.కృష్ణయ్య, నిరంజన్ కమిటీ సభ్యులు రాములు, నరసింహ, బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి 8వ్యవసాయ కూలీలను వేతనాలు పెంచాలని వినతిపత్రం సమర్పిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు

ఉదయనిధిని దేశ బహిష్కరణ చేయాలి..

భారతదేశ పౌరసత్వానికి హృదయనిధి అనర్హుడు:బిజెపి జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మచారి

మహబూబ్‌నగర్‌బ్యూరో, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : వేల సంవత్సరాల సనాతనధర్మాన్ని కించపరుస్తూ సనాతన ధ ర్మం మలేరియా, కరోనా వ్యాధుల కంటే భయంకరమైందని దాన్ని నిర్మూలించాలని భారతదేశ సనాతనధర్మాన్ని కించప రుస్తూ మాట్లాడిన మంత్రి ఉదయనిధి స్టాలిన్‌ను వెంటనే దేశ బహిష్కరణ చేయాలని భారతీయ జాతీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి డిమాండ్ చేశారు. మంత్రి ఉద యనిధి స్టాలిన్ వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం పాల మూరుజిల్లా కేంద్రంలోని తెలంగాణచౌరస్తాలో బిజెపి జిల్లా శాఖ తరపున ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మ దహనం చేశా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సనాత న ధర్మం కొన్నివేల సంవత్సరాల చరిత్ర కలిగినదని అన్నా రు. అలాంటి ధర్మాన్ని నిర్మూలించాలని ఉదయనిధి స్టాలిన్ అనడం 140కోట్ల భారతీయుల మనోభావాలను గాయపరి చే విధంగా ఆయన మాటలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయనిధి స్టాలిన్ భారతదేశ పౌరసత్వాన్ని రద్దు చేయాల ని డిమాండ్ చేశారు. భార తదేశ పురాణాలు, ఇతిహాసాలు, సంస్కృతి, సాంప్రదా యా లకు నిలువెత్తు నిదర్శనమని ప్రపంచ దేశాలు సైతం భారత సంస్కృతిని సంప్రదాయాలను ఆచరించాలన్నారు. భారతదేశంలో ఉంటూ భారతదేశ గౌరవాన్ని కించ పరిచే విధంగా స్టాలిన్ మాట్లాడడం ఆయన ఒక్కడినోట నుంచి వచ్చింది కాదని, కాంగ్రెస్‌పార్టీ ఇండియా కూటమిని పేరు మార్చి ఇలాంటి కుట్రలకు పునాదులు వేస్తుందన్నారు. ఇండియా కూటమి ఎజెండానే ఉదయనిధి స్టాలిన్ నోటి నుండి వచ్చిందన్నారు. ఇది యావత్‌భారతదేశ ప్రజానీకం గమనిస్తుందని వారన్నారు. ఇలాంటి వారిని ఇలాగే వదిలేస్తే ధర్మానికే విఘాతం కలుగుతుంద ని విమర్శించారు. ఈ రోజు భారతదేశంతో ప్రపంచ దేశాలు సైతం వసు దైక కుటుంబం అనే నినాదంతో ముందుకు వెళ్తున్నా యని వారన్నారు. అలాంటి తరుణంలో దేశంలోని ప్రజల మధ్య మతం చిచ్చుపెట్టే విమర్శలు చేయడం బాధాకరమన్నారు. రాజ్యాంగ బద్ధగా ఎన్నుకోబడి బాధ్యతలు నిర్వహిస్తున్న ఒక మంత్రి అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. దానికి తగిన గుణపాఠం ఇండియా కూటమి ప్రజల నుంచి ఎదుర్కోక తప్పదని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు, ఎగ్గని నర్సింలు, నాయకులు క్రిస్టియానాయక్, పి. శ్రీనివాసరెడ్డి, బుచ్చిరెడ్డి, రవిందర్‌రెడ్డి, సురెందర్‌రెడ్డి, అచ్చుగట్ల అంజయ్య, చిన్న వీరయ్య, ప్రవీణ్‌కుమార్ యాదవ్, నారాయణయాదవ్, సంపత్‌కుమార్, గుండ సంతోష్, కరుణాకర్‌రెడ్డి, రాజుగౌడ్, మహేష్‌గౌడ్, కొంగలి శ్రీకాంత్, మిట్టమీది నాగరాజు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు పార్టీ శ్రేణులు

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న డికె అరుణ

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : గద్వాల పట్టణంలోని సాయి కృప ఆసుపత్రి ఎదరుగా త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకలలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డికె అరుణను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి భగవద్గీతను అంజేశారు. త్రైత సిద్ధాంతం ప్రాంతాలలో ప్రత ఒక్కరికి తెలియజేసే విధంగా ముందుకు వెళ్తున్న వారికి నా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పూడూరు నరెందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, జిల్లా కార్యదర్శి మాల మహానాడు శ్రీనివాస్, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు కబీర్‌దాసు, నరసింహ, బిజెపి సీనియర్ నాయకులు గీతరెడ్డి ఉన్నారు.

సాహితీ స్కూల్‌లో యునాని వైద్యశిబిరం..!!

భూత్పూర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : పట్టణంలోని సాహితీ కాన్సెప్ట్ స్కూల్ భూత్పూర్ ప్రభుత్వ యునాని వైద్య విభాగం యునాని వైద్యనిపుణులు డాక్టర్ జహిరొద్దీన్ నేతృత్వంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సత్యనారాయణ(సత్యం), ప్రిన్సిపాల్ బషేరా ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

రామస్వామి గుట్టపై వరద పాయసం..

మూసాపేట, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : మూసాపేట మండల కేంద్రంలోని మూసాపేట సంకల మద్ది గ్రామాల మధ్య రామస్వామి గుట్టపై గుట్టలో వెలసిన శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం దగ్గర చివరి శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకుని భక్తులు రామలిం గేశ్వరస్వామి ఆలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భజన కార్యక్రమాలు చేశారు. మూసాపేట సంకలమద్ది, తుంకిల్‌పూర్ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివా రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామలింగేశ్వరస్వామి గుట్ట దగ్గర వరద పాయసం పోశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రామలింగేశ్వ రస్వామి ఆలయం దగ్గరకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మూసపేట, సంకలమద్ది, తుంకిల్‌పూర్ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

ఉదయనిధి మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం తగదు..

భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.. బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు డికె అరుణ సూచన మేరకు గద్వాల కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం దగ్గర ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా వెంటనే అరెస్టు చేయాలని ఏఓ భద్రప్పకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మంపై ఆంగ్లేయులు మొగల్, రజాకార్లు, లౌకికవాదం ముసుగులో హిందూ సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తున్నాయి. లక్షల సంవత్సరాల నుండి సనాతన ధర్మం ఉంది. సనా తన ధర్మం పాటించడంలో భారతదేశం ముందుంటుందని అన్నారు. విదేశీయులు సనాతన ధర్మం పాటిస్తున్నారు కానీ, ఈ దేశంలో ఉండి సనాతన ధర్మాన్ని అగౌరవపరచడం తగ దన్నారు. భారతదేశంలో విభిన్న మతాలు, విభిన్న జాతులు అందరూ కలిసిమెలిసి ఉన్న సందర్భంలో ఉదయనిధి మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం తగదని భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. సనాతన హిందూ ధర్మం గొప్పతనం తెలియని ఇలాంటి కుహనా లౌకికవాదుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని లేని ఎడల భారతీయ జనతా పార్టీ తరపున పోరాడుతూనే ఉంటామని మన ధర్మాన్ని తప్పుపడితే బుద్ధి చెప్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డికె స్నిగ్ధరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, జిల్లా ఉపాధ్యక్షుడు పూడూరు నరెందర్‌రెడ్డి, జమ్మిచెడు ఆనంద్, కౌన్సిలర్లు త్యాగరాజు, కుమ్మరి శ్రీను, అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎంకె సత్యం, పాండు, బిజెపి సీనియర్ నాయకులు రజక నరసింహ, వెంకటేష్ యాద్, ఎల్లప్ప, కిరణ్, అనిల్, అరుణ్, నల్లారెడ్డి, క్రిష్ణ పాల్గొన్నారు.

ఏఓకు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

న్యాయమే గెలిచింది:వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ధరూర్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : మండల కేంద్రంలో వైస్‌ఆర్ చౌరస్తాలో సుప్రీంకోర్టులో స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిపై హైకోర్టు విధించిన అనర్హత వేటును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిన విషయమే ఈ రోజు వాదోపవాదాలు విన్న సుప్రీంకోర్టు కృష్ణమోహన్‌రెడ్డికి స్టే ఇవ్వడం జరిగింది. స్టే ఇవ్వడాన్ని హర్షిస్టే ధరూర్ మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయమే గెలిచిందని ఆ దేవుని ఆశీస్సులు, ప్రజల దీవెనలు ఉన్నంత కాలం బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి ఏమి కాదని గద్వాల ప్రజలు వెన్నంటే ఉండి కాపాడుకుంటారని పదవికోసం అడ్డదారుల్లో కోర్టుల వరకుపోవడం కాదు ప్రజాకోర్టులో గెలిచి నిలవాలని అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గెలుపును కూడా ఎవరు ఆపలేరన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, భీమ్‌రెడ్డి, పుల్లారెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ చిన్నపాడు ఆంజనేయులు, సత్తన్న, యూత్ ప్రధానకార్యదర్శి ఎస్.సంజీవ్‌స్మాల్, ఉపాధ్యక్షుడు జాంపల్లి భరత్‌సింహారెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, గోపినాథ్‌రెడ్డి, అల్లపాడుగౌడ్, పాంటన్న, దావీదు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంబరాలు నిర్వహిస్తున్న టిఆర్ఎస్ నాయకులు

అన్యాయం ఓడింది న్యాయం గెలిచింది.. సుప్రీం కోర్టులో స్టే రావడం పట్ల బిఆర్ఎస్ శ్రేణుల హర్షం

కెటిదొడ్డిలో.. కెటిదొడ్డి మండల కేంద్రం పాత తహసిల్దార్ కార్యాలయం చౌరస్తా దగ్గర గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి సుప్రీంకోర్టులో స్టే రా వడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మం

కాంగ్రెస్‌ను వీడి టిఆర్ఎస్‌లో చేరిక

వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్11,ప్రభాతవార్త: వనపర్తి మున్సిపాలిటీ నాలుగవ వార్డు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవ సాయ శాఖ మంత్రి.నిరంజన్‌రెడ్డి,ఎమ్మెల్యే అబ్రహంల సమక్షంలో సిరిగిరి మన్యం, రాకాసి శేఖర్ రెడ్డి,నక్క బాలస్వామి,మండ్ల బాలరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన గగనం మహేష్,గగనం మాసన్న,మోతే సైదులు,శిరిగిరి జనార్ధన్, సిరిగిరీ సత్యం,గగనం పరమేష్,గగనం శ్రీనివా సులు.(మహిళలు)సీరిగిరి నాగమణి,గగనం పద్మ,గగనం కృష్ణమ్మ,గగనం జమ్ములమ్మ,మోతే రాధమ్మ. దూపం లక్ష్మి,గగనం శంకరమ్మలకు పార్టీ కండువాలు కప్పిసాధారంగా ఆహ్వా నించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ సీఎంకేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాలను ఆకర్షతులై స్వచ్ఛందంగాపార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు.

అమరచింత వాల్మీకి యూత్ నూతన కమిటీ ఎన్నిక

అమరచింత,సెప్టెంబర్11,ప్రభాతవార్త: అమరచింత మున్సిపల్ కేంద్రంలో వాల్మీకి దేవాలయ ఆవరణలో సోమవారం వాల్మీకి సంఘం అధ్యక్షులు హర్ష వెంకటేష్,వాల్మీకి సంఘం కార్యదర్శి, ఉం ఆంజనేయులు సమక్షంటో వాల్మీకి యూత్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.వాల్మీకి యూత్ కమిటీ అధ్యక్షులుగా, వెంకీ,ఉపాధ్యక్షులుగా బొగ్గు సూరి శంకర్ లింగం,వాల్మీకి యూత్ ప్రధాన కార్యదర్శిగా,కడియాల యాదగిరి,వాల్మీకి యూత్ ప్రచార కార్యదర్శిగా చిన్న,సహాయ కార్యదర్శిగా,మోహన్,వాల్మీకి యూత్ సంఘం ముఖ్య సలహాదారులుగా తోకలి రమేష్ వీరితోపాటు 9 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

దేహ దానం మహాదానం

ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని

ఏ.ఎస్ మరియమ్మ పార్థివా దేహమును వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలకు దానం

వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త: దేహ దానం చేయడం ద్వారా నూతన మార్పు నాంది పలకాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని అన్నారు.సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం,ఏక్తాపూర్ గ్రామానికి చెందిన మరియమ్మ (85) కుమారులు సుందర్,జార్జ్,కుమారైలు శారమ్మ,విజయమ్మలు తమ తల్లి ఏ.ఎస్ మరియమ్మ పార్థివ దేహమును వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాల కు దానం చేశారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సునందిని,అనాటమీ హెచ్ ఓ డి డాక్టర్ రోహిణి, అనాటమీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎవిలిన్ జేమ్స్,వైద్య కళాశాల విద్యార్థులు,సిబ్బందిపార్థివ దేహంకు ఘనంగా స్వాగతం పలికి,పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నునందినీ మాట్లాడుతూ ఏ.ఎస్ మరియమ్మ పార్థివ దేహమును కుమారైలు,కుమారులు,ప్రభుత్వ వైద్యకళాశాలకు దానం చేయడం అభినందనీయమన్నారు.ఏ.ఎస్ మరియమ్మ దేహ దానం చేయడం ద్వారా కుమారైలు కుమారులు సామాజిక స్పృహ ను చాటుకున్నారన్నారు.

దేవస్థానం మాజీ ఛైర్మన్ మృతి

దేవరకద్ర,సెప్టెంబరు 11 ప్రభాతవార్త: దేవరకద్ర శ్రీఈశ్వర వీరప్పయ్య దేవస్థానం మాజీ ఛైర్మెన్ వర్కుటి కొండారెడ్డి సోమవారం మృతి చెందారు.గత కొన్ని రోజులుగా కొండారెడ్డి అనారోగ్యంతో బాదపడుతున్నారు.అయితే ఆయనను చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని ఓ ఆసుపత్రికి తరలించారు.అక్కడ ఆరోగ్యం క్షిణించి చికిత్స పొందుతూ కొండారెడ్డి మృతి చెందారు.

ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

భూత్పూర్,సెప్టెంబర్11,ప్రభాతవార్త: భూత్పూర్ పట్టణంలోని అమిస్తాపూర్‌తో పాటు పలు తండాలు,తాటికొండ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్,బీజేపీ,వైఎస్సార్‌సీపీల నుంచి భారీగానాయకులు, కార్యకర్తలు దేవంకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో సోమవారం అధికార పార్టీ బీఆర్ఎస్‌లో చేరారు.భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని వవసురాం తండా, పిల్లిగుండు తండా,గేగ్యతండాలతో పాటు అమిస్తాపూర్,తాటికొండల నుంచి నాయకులు, కార్యకర్తలు గులాబీ కండువాలు కప్పుకున్నారు.వసురాం తండా నుంచి వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన అధ్యక్షుడు ఆనంద్‌తో పాటు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి వినోద్,భాస్కర్,శ్రీకాంత్, రాజేష్, ఆకాష్‌లు, పిల్లిగుండు తండా నుంచి కాంగ్రెస్,బీజేపీలకు చెందిన శ్రీను, నీల్య, శ్రీనివాస్‌లు, గేగ్యతండా నుంచి కాంగ్రెస్,బీజేపీల నుంచి ఎల్మనాయక్, హనుమంతు, రాజు,దేవా,గోపాల్‌లు,అమిస్తాపూర్ నుంచి బీజేపీకి చెందిన చింటూ వెంకటేష్,కాంగ్రెస్‌పార్టీ నుంచి ముస్తాఖ్,అమీర్,బశీర్‌లు ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఇదే విదంగా భూత్పూర్ మండలం తాటికొండ గ్రామం నుంచి కాంగ్రెస్,బీజేపీలకు చెందిన వెంకటేష్, నరేష్,నరేందర్, మహేష్, చందు,నవీన్‌లతో పాటు మరో వంద మంది వివిధ పార్టీలకు కార్యరర్తలు, నాయకులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో అధికార పార్టీ బీఆర్ఎస్‌లో చేరారు.వీరికి ఎమ్మెల్యే ఆల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్శితులై,సీఎం కేసీఆర్,ఎమ్మెల్యే ఆల వల్లే తండాలు,పల్లెలు అభివృద్ధి చెందుతాయనేపార్టీలో చేరినట్లు వారు తెలిపారని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.

నిండుకుండలా.. కోయిల్‌సాగర్

దేవరకద్ర,సెప్టెంబరు11ప్రభాతవార్త: జిల్లాలోనిభారీ నీటిపారుదల కోయిల్ సాగర్ ప్రాజెక్టు సోమవారం నిండుకుండలా మారింది. ప్రాజెక్టులోకి సోమవారం పెద్దఎత్తున నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టులో నీటి మట్టం ఏకంగా 31.3 ఫీట్లకు వచ్చి చేరింది. తీలేర్ పంప్‌హౌజ్ ద్వారా కృష్ణ జలాల ను కోయిల్‌సాగర్‌కు తరలించడం ఆపేశారు. ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీటిని సరఫరాను కూడ నిలిపివేశారు. దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం త్వరగా పెరగడానికి ఆస్కారమేర్పడుతుంది.వర్షాలు కురవడం మళ్ళీప్రారంభం కావ డంతో ప్రాజెక్టులోని వచ్చి చేరే వాగుల నుండి నీరు రావడం ప్రారంభమైంది. ప్రాజెక్టులో నీరు పాతఅలుగు స్థాయిని వారం రోజుల క్రితమే దాటి పోయింది. ప్రాజెక్టులో కనుచూపుమేర నీరే కనిపిస్తుంది.చల్లని గాలి,చుట్టూ పర్వతాలు..నీటి అలలు.. .ప్రాజెక్టు వద్దకు వచ్చే పర్యాటకులను మైమరపి స్తున్నాయి.కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 1.2 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుగుతుంది.

అడవుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

◆ ప్రిన్సిపాల్ అప్పియ చిన్నమ్మ, ప్రా॥ సదాశివయ్య ◆అటవి అమరవీరుల దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ప్రిన్సిపల్, అధ్యాపకులు

మొక్కలు నాటుతున్న కళాశాల ప్రిన్సిపాల్ అప్పియ చిన్నమ్మ, ప్రా॥ సదాశివయ్య

మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు11 ప్రభాతవార్త: జడ్చర్ల మండల కేంద్రంలోని డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జడ్చర్ల వృక్షశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ఆధ్వర్యంలో అటవి అమర వీరుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు కాసేపు మౌనం పాటించి అనంతరం బొటానికల్ గార్డెన్‌లో మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ డా. అప్పియ చిన్నమ్మ మాట్లాడుతూ అడవుల రక్షణ కేవలం అటవిశాఖది మాత్రమే కాకుండా ప్రజందరు తమ విధిగా భావించాలన్నారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి శ్రీనివాసులు మాట్లాడుతూ భవిష్యత్‌లో అడవులు లేకపోతే ప్రపంచంలోని మానవులందరు అంతరించక తప్పదన్నారు. గార్డెన్ సమన్వయకర్త డా.సదాశివయ్య మాట్లాడుతూ అనేక మంది అటవిశాఖ ఉద్యోగులు అటవి రక్షణలో తమ ప్రాణాలను సైతం అర్పిస్తున్నారన్నారు. గత సంవత్సరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గుత్తికోయల చేతిలో దారుణంగా హత్యకు గురైన శ్రీనివాస్‌రావును గుర్తు చేసుకున్నారు. ప్రజలందరూ అడవిని రక్షించడంలో పాత్రులవ్వాలన్నారు. మొక్కలు నాటి వారికి హరిత నివాళులు అర్పించడం వల్ల విద్యార్థులలో అడవుల పట్ల అవగాహన కలుగుతుందన్నారు.

మామిడి మార్కెట్ కోసం ఎల్లేని నిరాహార దీక్ష

నిరాహార దీక్షలో కూర్చున్న ఎల్లేని సుధాకర్‌రావు

కొల్లాపూర్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త: కొల్లాపూర్‌లో మామిడి మార్కెట్, మామిడి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు 48 గంటలు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి గాంచిన కొల్లాపూర్ మామిడిని నియోజకవర్గ పరిధిలో 25 వేలకు పైగా ఎకరాల్లో రైతులు మామిడిసాగు చేస్తున్నారని, ఇక్కడ మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో హైద్రాబాద్ మార్కెట్ తీసుకెళ్లి అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. దీంతో హైదరాబాద్ మార్కెట్‌లో రైతులు దళారుల

చేతిలో మోసపోతున్నారని మార్కె ట్‌లో మామిడి కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. మామిడి పండిస్తున్న రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటు న్నారని అప్పుల పాలవుతున్నారని అన్నారు. ప్రభుత్వం నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని వెంటనే మార్కెట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయా లని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్షలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావుతో పాటు బిజెపి నాయకులు జగ్గారి శ్రీధర్‌రెడ్డి, శేఖర్ యాదవ్, రోజారమణి, వివిధ మండలాల బిజెపి అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను చిన్నచూపు చూస్తోన్న ప్రభుత్వం

- భూత్పూర్ ఎంపిపి ఆఫీస్ ఎదుట నిరవధిక ధర్నాను ప్రారంభించిన అంగన్‌వాడీలు - అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కార్మిక నేతలు

అంగన్‌వాడీల సమ్మెనుద్ధేశించి మాట్లాడుతున్న సీఐటీయు కార్మిక నేతలు కురుమూర్తి,కిల్లె గోపాల్

భూత్పూర్,సెప్టెంబర్11,ప్రభాతవార్త: అంగన్‌వాడీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూపిస్తోందని,తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని,సమస్యలు పరిష్కరించేవరకు ఉద్యమిస్తామని పేర్కొంటూ తెలంగాణ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నేతృత్వంలో అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లు ఇతర ఉద్యోగులు సోమవారం భూత్పూర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెకు దిగారు.వందల సంఖ్యలో అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్లు పాల్గొన్నారు. సీఐటీయు, ఏఐటీయూసి యూనియన్ల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఉద్యోగులు, టీచర్లు, హెల్పర్లునిరవధిక సమ్మెకుపెద్ద ఎత్తున తరలివచ్చి సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెనుద్ధేశించి సీఐటీయు జిల్లా కార్యదర్శి నల్లవెల కురుమూర్తి,రాష్ట్ర నాయకుడు కిల్లెగోపాల్ మాట్లాడుతూ తమిళనాడు,కర్నాటక రాష్ట్రాలలో అంగన్‌వాడీలకు హెల్త్‌కార్డులు ఇచ్చారని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపిస్తూ వీఆర్ఏ, వీఆర్ఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శులను,కాంట్రాక్ట ఉద్యోగులులను తెలంగాణ ప్రభుత్వం పర్మినెంట్ చేసిందని,ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం

భూత్పూర్ ఎంపిపి కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న దృశ్యం

చేసి ఇందులో పనిచేసే ఉద్యోగులు,డ్రైవర్,కండక్టర్లను పర్మినెంట్ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించింది కాని, ఒక్క అంగన్‌వాడీల ఉద్యోగుల్ని మాత్రం పర్మినెంట్ చేయట్లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో 70వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు ప్రభుత్వ నిర్లక్ష్యంతో వెట్టి చాకిరీ చేస్తున్నారని సీఎం కేసీఆర్ అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,అంగన్‌వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, రూ.26 వేలు నెలసరి వేతనం చెల్లించాలని,గ్రాట్యుటీ అమలు చేయాలని, పదవీ విరమణ బెనిఫిట్స్,పెన్షన్ పెంపుదల వంటి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేస్తున్నారు.సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె నిరవధికంగా కొనసాగుతుంది కార్మిన నేతలతో పాటుఅంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లు,ఉద్యోగులు డిమాండ్ చేశారు.నిరవధిక సమ్మెలో అంగన్‌వాడీ ఉద్యోగులు కవిత, పుష్పలత, కళావతి, గౌసియా బేగం,రాజ్యలక్ష్మి,విజయలక్ష్మి,సూర్యలత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- గెలుపు కోసం చేతులు కలిపిన కాంగ్రెస్ నేతలు
- అందరిని కలిపిన తేనీటి విందు

చేతులు కలిపిన కాంగ్రెస్ నేతలు

దేవరకద్ర,సెప్టెంబరు 11 ప్రభాతవార్త: వారంతా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే కా ంగ్రెస్ అభ్యర్థిత్వానికోసం దరఖాస్తు చేసుకొన్నారు.టిక్కెట్ కోసం ఆ నలుగురు ఎవరి ప్రయత్నాలు వారు చేసుకొంటున్నారు.అయితే వారంతా ఓకే చోటికి చేరి కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం సమిష్టిగా పాటుపడాలని నిర్ణయించుకొన్నారు.గెలుపుకోసం వారంతా చేతులు కలిపారు. టిక్కెట్ ఎవరికి వచ్చిన పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నిర్ణయించుకొన్నారు.దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే కా ంగ్రెస్ అభ్యర్థిత్వానికోసం ఇదివరకే డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి(జియంఆర్),టీపీసీసీ రాష్ట్ర ప్రాధానకార్యదర్శి కాటంప్రదీప్‌కుమార్‌గౌడ్,టీపీసీసీ కార్యదర్శులు అరవింద్‌కుమార్‌రెడ్డి,కొండ ప్రశాంత్‌రెడ్డి దరఖాస్తు చేసుకొన్నారు.అయితే అందులో ఒకరైన అరవింద్‌కుమార్‌రెడ్డి ఈ నెల 10న మహబూబ్‌నగర్‌లో తమ ఇంట్లో తేనేటి విందు కోసం ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసుకొన్న వారందరిని ఆహ్వానించారు.అంతే ఆ విందుకు వారంతా హాజరయ్యారు.వారందరూ కలసి మెలసి మాట్లాడుకొని ఓ మంచి నిర్ణయం తీసుకొని ఏకాభిప్రాయానికి వచ్చారు.అందరం కలసి మెలసి పార్టీని గెలిపించుకోవాలనినిర్ణయించుకొన్నారు.పార్టీ టిక్కెట్ ఎవరికి ఇచ్చిన గెలుపే లక్ష్యంగా పనిచేసి తమ సత్తా చాటాలని రాజీకి వచ్చినట్లు తెలిసింది.ఇది దేవరకద్ర నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది.ఏదిఏమైన వారు తీసుకొన్న ఈ నిర్ణయం కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపిది.పార్టీ నాయకుల్లో ఆనందాన్ని తెచ్చి పెట్టింది.ఓ తేనేటి విందు అందరిని ఏకతాటి పైకి తెచ్చినట్టైంది.

బిజెపి జెండా ఆవిష్కరణ

ఖిల్లాఘనపురం,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త: ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని పర్వతపూర్ గ్రామంలో సోమవారం స్థానిక బిజేపి పార్టీ బూత్ అధ్యక్షురాలు అరుణ పార్టీ జెండా ఆవిష్కరష కార్యక్రమం భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న అమృత కలశయాత్ర బీజేపీ బూత్ అధ్యక్షురాలు అరుణ,సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి నుండి మట్టిని సేకరించే కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దేశ సేవలో భాగస్వాములై ప్రాణ త్యాగాలు చేసిన అమర ఆర్మీ జవాన్లు స్వతంత్ర సమరయోధులు త్యాగాలను స్మరిస్తూ అమరవీరుల సంస్మరణార్థం ఢిల్లీలో నిర్మించనున్న అమృతవాటికి కోసం ప్రతి ఇంటింటా మట్టిని సేకరించడం,అమర పోటీసులను స్మరించేకోవడం మన బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కో కన్వీనర్ జింకల కృష్ణయ్య, మండల ఇంచార్జి,రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి శ్రీశైలవ బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి,బీజేపీ నాయకులు బుచ్చిబాబు గౌడ్ రాంరెడ్డి ఆశన్న ఆంజనేయులు శివశంకర్ చక్రవర్తి గోపాల్ రెడ్డి సుంకరి ఆంజనేయులు రాంచందర్ భద్రయ్య ఈదమ్మ శాంతి కొండల్ కార్యకర్తలు రాఘవేందర్ గణేష్ శివశంకర్ కేశన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో బలోపేతం చేయాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు
- మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన నాయకులు

బాలానగర్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమావేశానికి విచ్చేసిన ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు,కార్యకర్తలు అన్నిగ్రామాల నుండి వచ్చినందుకు పేరు పేరు నా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అన్ని గ్రామాలలో బలోపేతం చేయాలని,ఈ ఎన్నికలలో అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధినందమూని దతాత్రేయ,మహిళ ప్రెసిడెంట్ అనసూయ, మాజీ మండల అధ్యక్షులు ఆది రమణారెడ్డి, కెఎస్ఆర్ వెంకట్‌రెడ్డి, వెంకట్ నాయక్, మండల అధ్యక్షులు భద్రునాయక్,నరసింహారెడ్డి, రాఘవేందర్ యాదవ్, సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, భాస్కర్ నాయక్, హనుమంతు నాయక్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

సతీష్ కు ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

పెబ్బేరు,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త: మున్సిపల్ 12వ వార్డుకు చెందిన సతీష్ గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.సోమవారం సతీష్ ఇంటి కెళ్లి ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కిశ్రీనివాస్‌గౌడ్,జిల్లా బీసీసెల్ నాయకుడు బుర మోని రాములు యాదవ్,జిల్లా యువజన నాయకుడు గంధం రంజిత్ కుమార్,జిల్లా మైనార్టీ నాయకుడు షకీల్,టౌన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రజక నరసింహ,బొట్టు శ్రీను,రాములు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న యూత్ సభ్యులు

పెబ్బేరు,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త: మున్సిపల్ 6వ వార్డుకు చెందిన జంగాల బండలమ్మ అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న శివ సాయి యూత్ సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి సోమవారం దహనసంస్కారాల నిమిత్తం 5000 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో శివ సాయి యూత్ అధ్యక్షుడు రాజశేఖర్,ఉపాధ్యక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శిదశరథం,కార్యదర్శిబీచుపల్లి,సభ్యులుస్వామి,ఆంజనేయులు కిట్టు, రాము,రాకేశ్, శివ,శేఖర్,రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆలయ ప్రారంభ వేడుకల్లో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనుజ్ఞారెడ్డి

వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్11,ప్రభాతవార్త: పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించి ప్రతిష్టించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమంలో సోమవారం బిజేవైఎం జిల్లా అధ్యక్షులు అనుజ్ఞ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.పూజలో పాల్గొన్న ఆయనకు వేద పండితులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు శంకర్‌గౌడ్, రుక్మాండ్డి,గ్రామ సర్పంచి అమ్మపల్లి తండా నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంఘ సేవలో స్ఫూర్తి ప్రధాత మురళీ కీష్ణ

వనపర్తి క్రైం,సెప్టెంబర్11,ప్రభాతవార్త: మానవ సేవే మాధవ సేవ అన్న నినాదాన్ని నరనరాన జీర్ణించుకున్న తన సాటి మనిషి ఆపదలో ఉంటే ముందుంటాడు.నిస్వార్థ సేవకు నిజమైన రూపం మురళికృష్ణ,ఎవరైనా మృతి చెందితే అక్కడ చేప్పట్టే కార్యక్రమాలను దగ్గురుండి సేవ చేసు కుంటాడు.కరోనా సమయంలో 30కిపైగా శవ యాత్రలో పాల్గొన్నాడు. ఇప్పటి వరకు దాదాపు 2500 లకు పైగా శవ యాత్రలో పాల్గొన్నారు. రక్తదానం చడంలో అందరికి ఆదర్శంగా నిలిచారు.వనపర్తి రెడ్ క్రాస్ సొసైటీ నేతృత్వంలో దాదాపుగా40 సార్లు రక్తదానం చేసి పలువురి మన్ననలు పొందారు.ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటాడు.ఆయనసేవలను గుర్తిస్తూ ఆర్.కె.కళాసాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి దినోత్సవ మహోత్సవ,వేడుకల్లో రాష్ట్రస్థాయిలో స్వర్ణ కంకణ మహోత్సవం,శాంతి పురస్కా రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

డాక్టరేట్ అందుకున్న పోచ రవీందర్‌రెడ్డి

డాక్టరేట్‌ను అందుకుంటున్న పోచ రవీందర్‌రెడ్డి

వనపర్తి క్రైం,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త: గోవా రాష్ట్రంలోని రామల్ ఆర్కేడ్ బీచ్ రిసార్ట్స్,స్యాల్ సెట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వనపర్తి జిల్లా నివాసి పోచ రవీందర్ రెడ్డికి కేంబ్రిడ్జి డిజిటల్ యూనివర్సిటీ సోమవారం డాక్టరేట్ ప్రధానం చేశారు.గత 25 ఏండ్లగా ఆయన చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు,82 సార్లు రక్తదానం చేసి పలువురి ప్రాణనాలకు ఆయువుగా నిలిచారు.ఈయన చేసిన సామాజిక సేవలను గుర్తించిన కేంబ్రిడ్జిడిజిటల్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఆర్.సి కుహాడ్, రాజీవ్ చౌహాన్ చేతుల మీదగా డాక్టరేట్ పొందిన పోచ రవీందర్ రెడ్డిని బీఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ దాడి యోగనందా రెడ్డితో పాటు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

గోశాలకు గోవుల తరలింపు

గోవులను గోశాలకు తరలిస్తున్న దృశ్యం

చిన్నచింతకుంట, సెప్టెంబరు11 ప్రభాతవార్త: పల్లె ప్రజల ఆరాధ్యద

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

-జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్

సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్11 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామీణాభివృద్ధి, విద్యా మరియు వైద్యం, స్త్రీ శిశు సంక్షేమ, సాంఘీక సంక్షేమ, ఆర్థిక మరియు నిర్మాణ పనులు వివిధ అంశాలపై నిర్వహించిన ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని వినిపించారు. జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి రవీందర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని అన్ని గ్రామాల్లో హరితహరంలో భాగంగా నాటిన ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాబ్ కార్డులు లేని అందరికి అందించాలన్నారు. మొక్కలను ముఖ్యంగా జంతువుల నుంచి మొక్కల రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చునని పేర్కొన్నారు. అధికారులు ఆ దిశగా సాగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గౌరమ్మ, చిట్టెమ్మ, భాగ్యమ్మ, ప్రతాప్‌రెడ్డి, శ్రీశైలం, దయాకర్‌రెడ్డి, మంత్రియ్య, జెడ్పీ సీఈఓ ఊషా, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజావాణిలో ధరఖాస్తులను పరిశీలిస్తున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్11 ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూల్ ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలలనుంచి వచ్చిన ఫిర్యాదీదారుల నుంచి 52 వినతులు స్వీకరించారు. ధరఖాస్తులు విద్య, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమ, బీసీ వెల్ఫేఫ్ తదితర శాఖలకు చెందిన ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌మాట్లాడుతూ ప్రజావాణిలోవచ్చిన వాటికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించి సంబంధిత వెబ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. తమ పరిధిలో లేని వాటిపై ఫిర్యాదీదారులకు తగు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నర్సింగ్‌రావు, తదితర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

బాధితులకు అండగా ఉండాలి

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ

వనపర్తి క్రైం,సెప్టెంబర్11, ప్రభాతవార్త: శంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారించి బాధితులకు అండగా నిలవాలని జిల్లా అడిషనల్ ఎస్పి రామదాసు తేజవతు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యా లయంలో ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోకి వివిధ ప్రాంతాలు నుండి పలు సమస్యలతో వచ్చిన బాధితుల ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ప్రజావాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్‌ల అధికారులతో మాట్లాడుతూ..పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించి,బాధితులకు న్యాయం చేయడంలో వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా చేయడంతో వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించాలని సూచించారు. చట్టవ్యతి రేకంగా వ్యవహరిస్తూ,శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు. మహిళలకూ వ్యతిరేకంగాజరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరిం చాలన్నారు. ప్రజావాణి లోకార్యక్రమానికి భూ తగాదాలు 08,భార్యాభర్తల ఫిర్యాదులు 05,పరస్పర గొడవలు 02 ఫిర్యాదులు అందినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

దళితబంధు అందరికి ఇవ్వాలి

●కాంగ్రెస్ కౌన్సిలర్ ఎండి సలీం

కలెక్టరేట్ ఏఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు11 ప్రభాతవార్త: నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో ఉన్న దళితులకు దళితబంధు ఇవ్వకుండా వివక్ష చూపుతున్నారని పట్టణంలోని దళితులు ఉన్న పలు వార్డులలో దళితులు ఇచ్చినట్లుగానే ఏడవ వార్డులో కూడా నిరుపేద దళిత కుటుంబాలకు దళితబంధు ఇవ్వాలని ఆ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ ఎండి సలీం దళితులతో కలిసి సోమవారం జిల్లా కలెక్టరేట్ ఏఓ నర్సింగ్‌రావుకు వినతి పత్రం అదజేశారు. అనంతరం ఒక ప్రకటనలో డిమాండ్ చేస్తూ పట్టణంలో దళితులు ఉన్న పలు వార్డుల్లో దళితబంధు ఇచ్చారని కాని ఏడవ వార్డులో ఏడు దళిత కుటుంబాలే ఉన్నాయని, వారు పూరిగుడిసెలు వేసుకుని దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. వీరిలో ఒక్కరికి కూడా దళిత బంధు ఇవ్వకుండా వివక్ష చూపుతున్నారని ఆరోపిచారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి చెందిన తాను వార్డు కౌన్సిలర్‌గా ఉండడం వల్లనే వార్డులో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా, పాలకులు, అధికారులు వార్డుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఏడవ వార్డు ప్రజలు కూడా ఎంపి, ఎమ్మెల్యే ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటువేసి గెలిపించారని, ఏడవ వార్డు సైతం పేట నియోజకవర్గంలోనే ఉందన్న విషయం ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి తెలుసుకోవాలన్నారు. ఇప్పటికైనా తమపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకొని తమ వార్డులో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని లేకుంటే త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు అధికార పార్టీ నాయకులను వార్డు ప్రజలతో కలిసి అడ్డుకుని నిలదీస్తామని హెచ్చరించారు.

ఘనంగా బోనాల పండుగ

వెల్దండ, సెప్టెంబర్11 ప్రభాతవార్త: మండలంలోని భైరాపూర్ గ్రామంలో సర్పంచ్ దార్లకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. డప్పు మేళాల మధ్య బోనాల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వివిధ పూలతోఅలంకరించిన బోనం కుండలను మహిళలు, యువతలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకొని ప్రదిక్షణలు చేసి అమ్మవారికి నైవేధ్యాలను సమర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

క్షణికావేశంలో ప్రాణాలు తీసుకోవద్దు

- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, రెడ్ క్రాస్ ఛైర్మన్ డాక్టర్ కె.సుధాకర్‌లాల్

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కే.సుధాకర్‌లాల్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త: జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రాంగణంలో ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కె.సుధాకర్‌లాల్ హజరై మాట్లాడుతూ మానసికి ఒత్తిడి అధిగమించే విషయంలో బావోద్వేగాలు నియంత్రణ లేక క్షణికావేశానికి గురై తనువు చాలిస్తున్నారన్నారు. అనారోగ్యం,ప్రేమ విఫలం, కుటుంబ సమస్యలు, చదువు, ఉద్యోగం, ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో ఇక బతకలేమని నిర్ణయించుకొని ఆత్మహత్యలకు కారణమవుతున్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, క్షణికావేశంలో బలవన్మరణం ఆలోచనలు రానివ్వద్దని,ఆత్మహత్యే సమస్యకు పరిష్కారం కాదని, మానసిక వైద్య నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు. క్షణికావేశాల్లో నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. కార్యక్రమంలో మానకిస వైద్యురాలు వైష్ణవి మాట్లాడుతూ చిన్న చిన్న గొడవులు చిలికి గాలివానల మారకుండా పెద్దలు జోక్యం చేసుకొని సర్దుబాటు చేసుకుంటే ఆత్మహత్యలను నివారించేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రొగ్రామ్ అధికారులు డాక్టర్ కృష్ణమోహన్, రేనయ్య, కన్వీనర్ కుమార్, రాజ్‌కుమార్, సభ్యులు సురేష్‌బాబు, విజయ్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించాలి

●జిల్లా అధ్యక్షులు జి.లక్ష్మినారాయణ

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు లక్ష్మినారాయణ

నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు11 ప్రభాతవార్త: మక్తల్ అసెంబ్లీ కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి నారాయ మాట్లాడుతూ నీళ్లు,నిధులు నియామకాల పేరుతో విద్యార్థుల బలిదానాలతో తెలంగాణ తెచ్చుకుంటే ఇవాళ భారతీయ రాష్ట్ర సమితి తెలంగాణ విద్యార్థులకు తీరని మోసం చేస్తుంద్నారు. ఉపాధ్యాయ నియామకాలలో 13 వేల ఖాళీలు ఉండగా కేవలం 5069 పోస్టులను మాత్రమే వేయడమనేది సమంజసం కాదు అన్నారు. భారతీయ రాష్ట్రసమితి కార్పోరేట్ విద్యాలయాలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయడంలో భాగంగానే ఇవాళ సగానికి సగం కూడా పోస్టులు వేయలేకపోవడంతో బాధాకరమన్నారు. విద్యార్థుల ఆత్మబలి దానాలతో తెచ్చుకున్న తెలంగాణ నేడు ఆత్మహత్యల తెలంగాణగా తయారైంది. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలకు బెల్టు షాపులకు పర్మిషన్లు ఇస్తున్న ప్రభుత్వానికి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఎందుకు ఈ వివక్ష చూపిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీని నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బండారి చంద్రశేఖర్, అసెంబ్లీ ఇంచార్జి పాలెం వెంకటయ్య, మండల అధ్యక్షులు పరశురాం, భీమేష్‌లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లను రెగ్యులర్ చేయాలి

ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఇటిక్యాల, సెప్టెంబరు11 ప్రభాతవార్త: మండల పరిధిలోని గ్రామాలలో 20 ఏళ్లుగా మహిళా శిశు సంక్షేమ శాఖలో పని చేస్తున్న అంగన్‌వాడి టీచర్లను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని అలాగే కనీస వేతనం 26 వేల జీతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటస్వామి మాట్లాడుతూ అంగన్‌వాడి టీచర్లను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26 వేల జీతం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు 10 లక్షలు హెల్పర్లకు 5 లక్షలు చెల్లించాలని, వేతనంలో సగం పెన్షన్‌గా నిర్ణయించాలని 60 సంవత్సరాలు దాటిన అంగన్‌వాడి టీచర్లు ఉద్యోగంలో వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెన్‌ఫిట్ సౌకర్యం కల్పించాలని ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షల చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.

యెల్దండ రఘుమారెడ్డి ఇక లేరు

యెల్దండ రఘుమారెడ్డి (ఫైల్)

కల్వకుర్తి, సెప్టెంబర్11 ప్రభాతవార్త: రిటైర్డు అధ్యాపకులు యెల్దండ రఘుమారెడ్డి ఆదివారం రాత్రి పరమపదించడం చాలా బాధకరం. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రానికి చెందిన యెల్దండ రఘుమారెడి చిన్నప్పటి నుంచి విద్యపై మక్కువతో ఉన్నత విద్యనభ్యసించి ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగు అధ్యాపకులు పనిచేసి పదవి విరమణ పొందారు. గండిపేటలో తనకున్న 18 ఎకరాల విలువైన భూమిని వేద పాఠశాలను ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు. తన ముగ్గురు పిల్లలకు కులంతార వివాహాలు చేసి మనుషుల మధ్యకులం అనే గోడను తొలగించి కులం లేని సమాజం కోసం పాటు పడిన మహానీయుడు. రఘుమా రెడ్డి కుమారుడు ఢిల్లీలోని డీఆర్‌డీఎల్‌లో ఉన్నత స్థానంలో స్థిరపడి శాస్త్రవేత్తగా రాణిస్తున్నారు. 15 సంవత్సరాల క్రితం పాలమూరు రైల్వే స్టేషన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వీహెచ్‌పీ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. గ్రామీణ బాషలోనే విద్యార్థులకు విద్యాబోధన గావించేవారు. తెలుగుతనం ఊట్టిపడేలా తలకు రుమాలు, ధోతి ధరించి పలువురికి ఆదర్శంగా నిలిచేవారు. జానపద సాహిత్యంలో అందేవేసిన చేయి. యెల్దండ రఘుమారెడ్డి మృతితో జానపాద సాహిత్యానికి తీరని లోటు అని ఏర్పడిందని పలువురు కళాకారులు పేర్కొంటున్నారు. యెల్దండ రఘుమారెడ్డి మృతితో వెల్దండ తీరని శోకసంద్రంలో మునిగి రఘుమారెడ్డికి కన్నీటి వీడ్కోలు పలికింది.

కారు బైక్ ఢీకొని ఒకరు మృతి: మరొకరికి గాయాలు

ధరూర్, సెప్టెంబరు11 ప్రభాతవార్త: మండల పరిధిలోని ధరూర్ మండల పార్‌చర్ల మిట్ట సమీపంలో కారు,బైక్ ఢీకొన్న సంఘటనలో బైక్‌పై ఉన్న ఇద్దరి వ్యక్తులలో సాగర్ మృతి చెందాడు. సుదీప్‌కి తీవ్ర గాయాలయ్యాయి. వీరు గట్టు మండల కేంద్రానికి చెందిన వారు కాగా అటుగా వెళ్తున్న స్థానిక ఎమ్మెల్యే సీమణి బండ్ల జ్యోతి క్షతగాత్రున్ని చూసి వెంటనే ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఐటంనం3

పోగొట్టుకున్న ఫోన్ రికవరి

మూసాపేట, సెప్టెంబరు11 ప్రభాతవార్త: గతంలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ ఫోన్ గురించి సిఈఐఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్స్ ఆచూకీ సోమవారం గుర్తించి బాధితులకు మూసాపేట ఎస్సై కె.శ్రీనివాసులు రికవరీ చేసి బుధవారం బాధితునికి అందజేశారు. మండల పరిధిలోని నిజాలపూర్ గ్రామానికి చెందిన సిబి రమేష్ కొద్దిరోజుల క్రితం పోగొట్టుకున్నాడు. పోలీసులు ట్రేస్ చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితునికి అందజేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుతం జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలకమైన పరికరం కావున మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న లేదా చోరికి గురైనట్లయితే ఎవరు కూడా బాధితులు అధైర్యపడకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నూతన వెబ్‌సైట్ సీఈఐఆర్ పోర్టల్ ఉపయోగించి రోజుల వ్యవధిలోనే ట్రేస్ చేసి రికవరీ చేయవచ్చన్నారు.

పదవ బెటాలియన్‌ను సందర్శించిన డిఐజి

పదవ బెటాలియన్‌లో మొక్కలు నాటిన డిఐజి

ఇటిక్యాల, సెప్టెంబరు11 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల పదవ బెటాలియన్‌ను సోమవారం డిఐజి ఎమ్ఎస్ సిద్ధికి సందర్శించారు. ఈ సందర్భంగా వారికి బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం బెటాలియన్ సిబ్బందిచే గౌరవ వందనం డిఐజి ఎంఎస్ సిద్ధికి స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం డిఐజి సిద్ధికి పదవ బెటాలియన్‌ను తనిఖీ కార్యక్రమంలో భాగంగా బెటాలియన్ చేరుకొని పరిశీలించి అనంతరం కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించి అన్నిసమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ సందర్భంగా పదవ బెటాలియన్‌లో ఆయన మొక్కలను నాటారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు సాంబశివరావు, అనిల్ కుమార్,రిజర్వ్ ఇన్స్‌పెక్టర్‌లు రాజు,వెంకటేశ్వర్లు,రాజారావు, గోపాల్, ఆర్పీ సింగ్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిడబ్ల్యుసి సమావేశాలను విజయవంతం చేయండి : జిల్లా అధ్యక్షుడు

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి

నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త: ఈనెల హైదరాబాద్‌లో 15,16,17 జరగబోయే సిడబ్ల్యుసి సమావేశాలకు ముఖ్య అతిథులుగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖర్గే, సోనియాగాధి, రాహుల్‌గాంధి, ప్రియాంకగాంధిలు విచ్చేస్తున్న సమావేశాన్ని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఇంఛార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ముఖ్య నాయకుల అధ్యక్షతన జరగబోయే సిడబ్ల్యుసి సమావేశాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ నేత నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల అరెస్ట్

వెల్దండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త: ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లోని కోటి కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నాకు తరలి వెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు వారి వారి నివాసాల వద్ద ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు స్వప్న, పద్మలు మాట్లాడుతూ ఆశాలకు రూ.18వేలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించి సంక్షేమ పథకాలన్ని వర్తింపజేయాలని, న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో ఆశాల పాత్ర ఎంతో కీలకమైందని, ఆశా వర్కర్లు పనిచేశారన్నారు. ఆశాల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి అన్ని విధాల ఆదుకోవాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో హరిభాయి, ధ్యాప సుజాత, చల్లా అనిత, బాలమణి తదితరులు ఉన్నారు.

రాజకీయ ప్రయోజనాల కోసమే మర్రి పాదయాత్రలు

-మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న నాగం జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త: ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు రాజకీయ ప్రయోజనాల కోసం అవినీతి, అక్రమాలతో సంపాదించిన సొమ్ముతో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి గ్రామాల్లో పాదయాత్రలు చేస్తున్నారని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్ధన్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో పర్యటించే సందర్భంలో ప్రజలను గతంలో నాగంజనార్ధన్‌రెడ్డి ఏఏ పనులు చేశారో అడిగి తెలుసుకోవాలని, గ్రామాల్లో రోడ్ల మంచినీటి ట్యాంక్‌లు పాఠశాల భవనాలు అంగన్ వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి హయంలో అవినీతి అక్రమాలు తప్ప అభివృద్ధి జరిగిందేమి లేదని ఆయన ఆరోపించారు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ వ్యవసాయ భూ పంపిణీ ఆసరా ఫించన్లు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, తాను ప్రారంభింఇన పనులను శంకుస్థాపనల శిలఫలాకాలను తొలగించి రంగులు వేయడం తప్ప ఆయన చేసిందేమి లేదని ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహ స్థలంలో గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో నూతన అతిథి గృహానికి నిధులు మంజూరు చేశారని, దానిపై కన్నేసిన మర్రి జనార్ధన్‌రెడ్డి స్థలాన్ని కబ్జా చేసేందుకు భోజన పథకాన్ని ప్రారంభించారని విమర్శించారు. నియోజకవర్గంలోని అన్ని పథకాల్లో అవినీతి, అక్రమాలు రాజ్యమేలుతున్నాయని, ఆరు నెలల్లో భక్త మార్కండేయ ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే 8 నెలలు అవుతున్న ఎందుకు పూర్తి చేయలేక పోయారని ప్రశ్నించారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని, ఆరోగ్య వ్యవసాయం, వ్యక్తి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డిని తాను రాజకీయాల్లో ఎంతో ప్రొత్సహించానని, వివిధ పదవులు అందేలా తాను కృషి చేయడం జరిగిందని, ఆయన తనను ఓడిస్తానని కంకణం కట్టుకోవడం దారుణమని, రాబోయే ఎన్నికల్లో తాను పోటీ చేయడం ఖాయమని, లేదంటే తన కుమారుడిని బరిలో నిలుపుతానన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్ధం రవి, మండల పార్టీ అధ్యక్షులు కోటయ్య, మున్సిపాలిటి అధ్యక్షులు పాండు, నాయకులు బాలాగౌడ్, లక్ష్మయ్య, సంతోష్‌రావు, నిజామొద్దిన్, తిరుపతిరెడ్డి, సత్యం, భీముడు, అహ్మెద్ పాష తదితరులు ఉన్నారు.

విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన నాగం

సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు తెలుపుతున్న నాగం జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యోగులు ప్రధాన పాత్ర పోషించారు. వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర శిక్ష విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటి వరకు అమలు చేయడం లేదని, విద్యాశాఖ సెక్రటరి దేవసనతో మాట్లాడటం జరిగిందని, సమగ్ర శిక్ష అభియాన్ డిమాండ్లను వెంటనే పరీక్షించాలని, సీఎంకు లేఖ ద్వారా మీ డిమాండ్లను వారికి తెలుపుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగాలు విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగాలు విద్యాశాఖలో విలీనం అంశాలపై పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో మాట్లాడి మెనిఫెస్టోలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అర్ధం రవి, బాల్‌గౌడ్, పాండు, సి.కోటయ్య, లక్ష్మయ్య, రాములు, లక్ష్మయ్య, వాల్యా నాయక్, భీముడు, సత్యం, శంకర్, వెంకటేష్, పాషా, రాజు, అహ్మెద్, కాశీనాథ్ తదితరులు ఉన్నారు.

తొలి గణేష్ భవన్ మనదే

● రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు11 ప్రభాతవార్త: రాష్ట్రంలోనే మొట్టమొదటి గణేష్ భవన్ మహబూబ్‌నగర్‌లో నిర్మించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల కోసం ఆధ్యాత్మిక భవనాలు నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా సమీపంలో రూ. 50 లక్షల వ్యయంతో రాష్ట్రంలోనే తొలిసారిగా నిర్మించిన గణేష్